నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

సోమవారం 27 నవంబర్ 2023 MONDAY, NOVEMBER 27, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12


# రైతు బంధుపై కాంగ్రెస్ చిచ్చు

## రైతులు, కౌలుదారులకు లొల్లి పెడుతున్న రేవంత్‌రెడ్డి

**పెట్టుబడి సాయం రైతులకా.. కౌలుదారులకా.. అనేది వాళ్లే తేల్చుకోవాలట !**

12లో..

**కౌలుదారులకు రైతుబంధు అంటూ అసలు రైతులకు ఎసరు**

- రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమంటున్న రైతులు
- ఇప్పటికే రైతుబంధు దుబారా అంటూ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యలు
- కౌలుదారు చట్టం తెస్తామంటున్న భట్టి విక్రమార్క
- ధరణినే ఎత్తేస్తామంటున్న రాహుల్ గాంధీ
- పల్లెల్లో అగ్గిరాజేస్తున్న కాంగ్రెస్ నేతలు



సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కార్యదీక్షతో వ్యవసాయం పచ్చబడి, రైతుల మొహాల్లో వెలుగులు నిండుతున్న తరుణంలో కాంగ్రెస్ పెద్దలు ఓర్వలేక పోతున్నారు. రోజుకో తీరుగా రైతును భయభ్రాంతులకు గురి చేసేలా కాంగ్రెస్ అగ్రనేతలు మాటల తూటాలు పేలుస్తున్నారు. ఇప్పటికే 24 గంటల కరెంట్‌పైనా, ధరణి పోర్టల్‌పైనా, భూమి హక్కులపైనా, రైతుబంధు డబ్బులపైనా అక్కసు వెళ్లగక్కారు. వీటి నుంచి తేరుకోక ముందే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మరో బాంబు పేల్చాడు. కౌలుదారులకు రైతుబంధు ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్ పెద్దలు ఏకంగా అసలు భూ యజమానులైన రైతులకు కుచ్చుటోపీ పెట్టే కుట్రలకు తెరలేపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధును భూ యజమాని లేదా కౌలుదారుల్లో ఒక్కరికి మాత్రమే ఇస్తామంటూ అసలు కుట్రను బయటపెట్టారు. ఎవరు తీసుకునేది వాళ్లే తేల్చుకోవాలంటూ మాట్లాడారు. ప్రొఫెసర్ డాక్టర్ కె.నాగేశ్వర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రైతుబంధు ఇద్దరిలో ఎవరైనా ఒక్కరికే ఇస్తామని రేవంత్‌రెడ్డి స్పష్టంగా ప్రకటించారు. దాంతో ఆరేండ్లుగా ఎలాంటి రందీ లేకుండా రైతుబంధు సాయం పొందుతున్న రైతుల్లో గుబులు మొదలైంది. ఎన్నికలు కాకముందే ఇన్ని రకాలుగా మాట్లాడితే చేతికి అధికారమిస్తే రైతులు సర్వనాశనమేనన్న చర్చ సర్వత్రా సాగుతున్నది. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు రైతన్నలు సిద్ధమవుతున్నారు.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ)*



భువనగిరి పట్టణంలోని 27వ వార్డులో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

3లో..

# కాంగ్రెస్‌ను నమ్మితే గోస పడుతాం

- సీఎం కేసీఆర్ పాలనలో సుస్థిర ప్రభుత్వం
- మైనారిటీ సంక్షేమానికి అనేక పథకాలు
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

## ఆ పార్టీవన్నీ సాధ్యం కాని హామీలు.. అసత్య ప్రచారాలు

కాంగ్రెస్ పార్టీవి అసత్య ప్రచారాలు, ఆరోపణలని, సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదని బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. వలిగొండ మండలం మల్లేపల్లి, భువనగిరి పట్టణంలో ఆదివారం ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రతి కుటుంబం ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నదన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోనే సుస్థిర ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే ఆ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి కుర్చీ కోసం కొట్లాడుతున్నారని, ప్రజల విశ్వాసం కోల్పోయారని చెప్పారు. మైనారిటీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు.

*– వలిగొండ/భువనగిరి అర్బన్, నవంబర్ 26*

# బునాదిగాని కాల్వకు కాళేశ్వరం జలాలు

- సొంత నిధులతో కాల్వ పనులు పూర్తి చేశాం
- చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో పెరిగిన భూగర్భ జలాలు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లు
- బీఆర్ఎస్‌తో అన్ని రంగాల అభివృద్ధి.. సంక్షేమం
- ఆత్మకూర్.ఎం మండలంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి ప్రచారం

కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లు తప్పవని, బీఆర్ఎస్‌ను గెలిపిస్తే నిరంతరం వెలుగులు ఉంటాయని ఆ పార్టీ ఆలేరు అభ్యర్థి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆత్మకూర్.ఎం మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం) మండలానికి సాగు నీరు అందించడానికి చేపట్టిన బునాదిగాని కాల్వ పనులను సొంత నిధులతో పూర్తి చేయించామన్నారు. మరోసారి గెలిపిస్తే కాళేశ్వరం జలాలు అందిస్తానని తెలిపారు. ఇప్పటికే ఇస్తున్న పథకాలతోపాటు సౌభాగ్యలక్ష్మి, తెల్లరేషన్ కార్డుదారులకు ఉచిత ప్రమాద బీమా, రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్ వంటివి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయని చెప్పారు. *– ఆత్మకూరు(ఎం), నవంబర్ 26*

2లో..



ఆత్మకూర్(ఎం) : టి.రేపాకలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

# భువనగిరిలో బీజేపీ సభ ఫ్లాప్

## జనం లేక వెలవెలబోయిన అమిత్ షా ప్రోగ్రాం

- పావు వంతు కూడా నిండని సభా ప్రాంగణం
- షా ప్రసంగిస్తున్న సమయంలోనే ఇంటిబాట పట్టిన జనం
- బలవంతంగా, బతిలాడి ఆపేందుకు బీజేపీ నేతల పాట్లు

యాదాద్రి భువనగిరి, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : భువనగిరిలో బీజేపీ అగ్ర నేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సభ ఫ్లాప్ అయింది. హంగు ఆర్భాటాలతో నిర్వహించిన సభకు జనం పెద్దగా రాకపోవడంతో వెలవెలబోయింది. ఆదివారం భువనగిరి పట్టణ పరిధిలో ఉన్న రాయగిరిలో బీజేపీ విజయ సంకల్ప సభ నిర్వహించారు. దీనికి కేంద్ర

మిగతా 10లో...



అమిత్ షా సభలో జనం లేక ఖాళీగా కనిపిస్తున్న కుర్చీలు



ఆత్మకూర్ (ఎం) మండలం పారుపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత ప్రచారానికి హాజరైన జనం